ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 10-10-2025 సంపుటి : 1 సంచిక :116 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అపూర్వం

భారత్, బ్రిటన్ మధ్య జరిగిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అపూర్వమైందని యూకే ప్రధాని కీర్ స్టార్మర్ కొనియాడారు.



భారత్, బ్రిటన్ మధ్య జరిగిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అపూర్వమైందని యూకే ప్రధాని కీర్ స్టార్మర్ కొనియాడారు. దాని వల్ల వాణిజ్యం పెంచుకోవడానికి అపారమైన అవకాశాలు ఏర్పడ్డాయని తెలిపారు.రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన మిగతా 2లో

## ‘శాంతి’ గురించి నాకు తెలియదు.. నేనైతే ఏడు యుద్ధాలు ఆపా

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నోబెల్ శాంతి బహుమతి కోసం తహతహలాడుతున్న విషయం తెలిసిందే. ఆయన మిత్ర పక్షం కూడా ట్రంప్‌కు నోబెల్ అందించడం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నోబెల్ శాంతి బహుమతి కోసం తహతహలాడుతున్న విషయం తెలిసిందే. ఆయన మిత్ర పక్షం కూడా ట్రంప్‌కు నోబెల్ అందించడం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఈ ఏడాది నోబెల్ బహుమతులకు సంబంధించి.. మిగతా 2లో

## జగన్ పర్యటనలపై కక్ష సాధింపు



- చంద్రబాబు ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ నాయకులు కురసాల కన్నబాబు.
- వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ పర్యటనలపై ప్రభుత్వ కక్ష సాధిస్తోందని మండిపడ్డారు.
- కూటమి ప్రభుత్వం రాజకీయ పార్టీలకు ఉండే హక్కులను హరిస్తున్నారు అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## రైతుకు ధర దక్కాలి... వినియోగదారుడికి ధర తగ్గాలి...

# ఇదే మన లక్ష్యం

అదే సమయంలో ఆ పంటను కొనుగోలు చేసే వినియోగదారుడిపై అధిక భారం పడకూడదు.

రాష్ట్రంలోని 218 మార్కెట్ యార్డుల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలి

రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రీయ సాగును ప్రోత్సహించడంపై ప్రత్యేక దృష్టి

రైతు బజార్ల ఆధునికీకరణ, మొబైల్ బజార్ల ఏర్పాటు అంశం పరిశీలించాలని ఆదేశం

రబీ సీజన్‌కు ఎరువుల పంపిణీలో పక్కా ప్రణాళిక, అక్రమాలకు తావివ్వొద్దు

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 218 వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సమగ్రమైన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

మార్కెట్ యార్డుల పరిధిలోని ఖాళీ స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

“మార్కెట్ యార్డుల్లో కోల్డ్ చైన్ వ్యవస్థలు, అగ్రి ప్రాసెసింగ్ యూనిట్లు వంటివి ఏర్పాటు చేయాలి.

**రసాయనాలకు చెక్.. సేంద్రియ సాగుకు జై**

**రైతుకు లాభం, వినియోగదారుడికి మేలు లక్ష్యంగా పనిచేయాలి**

**“రైతు పండించిన పంటకు సరైన ధర దక్కాలి**

**మార్కెట్ యార్డుల ఆధునికీకరణకు మాస్టర్ ప్లాన్**



రైతు బజార్లను పూర్తిస్థాయిలో ఆధునికీకరించాలని, పట్టణ ప్రాంతాల్లో అవసరమైన భూమిని అంచనా వేయాలని చెప్పారు. రైతు బజార్లకు అనుసంధానంగా మొబైల్ రైతు బజార్లను ఏర్పాటు చేసే ఆలోచనను పరిశీలించాలని తెలిపారు. నిధుల సమీకరణ కోసం మార్కెట్ కమిటీలు, రైతు బజార్లను కలిపి ఒక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని సూచించారు.

“రైతు పండించిన పంటకు సరైన ధర దక్కాలి, అదే సమయంలో ఆ పంటను కొనుగోలు చేసే వినియోగదారుడిపై అధిక భారం పడకూడదు. ఈ రెండింటినీ సమన్వయం చేయడమే మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యం” అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు ఈ దిశగా కలిసి పనిచేసి, రైతులు, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. నేడు సచివాలయంలో వ్యవసాయ, అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మిగతా 2లో

## మద్యం కేసులో ఎంతటివారున్నా

# చర్యలు తప్పవు

జగన్ దుర్మార్గపు రాజకీయాలకు తెరలేపారు: కొల్లు రవీంద్ర

ఎవరు చనిపోయినా నకిలీ మద్యం అంటున్నారన్న కొల్లు రవీంద్ర

అసత్య ప్రచారం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

సీఎం ఆదేశాలతో సమగ్ర విచారణకు ఆదేశించామని వెల్లడి



ములకల చెరువు కల్తీ మద్యం సంఘటనలో ఎంతటివారున్నా చర్యలు తప్పవని మంత్రి కొల్లు రవీంద్రహెచ్చరించారు. అన్నమయ్య జిల్లా ములకల చెరువు నకిలీ మద్యం కేసు కు సంబంధించి అసిస్టెంట్ కమిషనర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారని, 30 కేస్ల నకిలీ మద్యాన్ని, కొన్ని కార్టన్లు, ఫేక్ లేబుళ్లు, క్యాప్ సీలింగ్ పరికరాలను మిగతా 2లో

## బీసీ రిజర్వేషన్లు ఓ సామాజిక విప్లవం



- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దేశ చరిత్రలోనే ఓ సామాజిక విప్లవమని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.
- జరిగిన పార్టీ జూమ్ మీటింగ్‌లో ఆయన సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దేశ చరిత్రలోనే ఓ సామాజిక విప్లవమని మిగతా 2లో

## ‘మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే.. పేదవారికి

# వైద్యం ఎలా అందుతుంది?’

**ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలను తీసుకొచ్చాం**

ప్రజారోగ్యం, రాష్ట్ర పిల్లల భవితవ్యానికి గొడ్డలి పెట్టులా మారిన ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోరుకు సిద్ధం అయ్యారు.

గత ప్రభుత్వంలో నిర్మాణం ప్రారంభమైన నర్సీపట్నం వైద్య కళాశాలను ఆయన స్వయంగా సందర్శించించారు



ప్రజారోగ్యం, రాష్ట్ర పిల్లల భవితవ్యానికి గొడ్డలి పెట్టులా మారిన ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై వైఎస్సార్‌సీపీ అధినేత, మిగతా 2లో

## ఒక్కో కుటుంబానికి ని

# రూ. 5 లక్షల చొప్పున పరిహారం

**100 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ**

వేటకు వెళ్లి మరణించిన 18 మత్స్యకారుల కుటుంబాలకు సాయం

మొత్తం రూ. 90 లక్షలు మంజూరు చేసిన ప్రభుత్వం

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ

కాకినాడ జిల్లాకు చెందిన బాధిత కుటుంబాలకు అండ

సహకరించిన సీఎం చంద్రబాబుకు పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు



కాకినాడలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించారు. ఉప్పాడ మత్స్యకార కుటుంబాలకు మిగతా 2లో

## నిరుద్యోగుల ఉసురుపోసుకోవద్దు





- కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడుతూ వారు ఉసురుపోసుకోవద్దని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.
- గన్‌పార్క్ అమరవీరుల స్తూపం వద్ద గ్రూప్-1 అభ్యర్థులు చేపట్టిన ఆందోళనలో ఆమె పాల్గొని మాట్లాడారు.

## పెంచిన బస్ చార్జీలు

# వెంటనే తగ్గించాలి

కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా పెంచిన ఆర్టీసీ బస్ చార్జీలను నిరసిస్తూ బీఆర్ఎస్ తరపున “చలో బస్ భవన్” కార్యక్రమానికి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు పెద్ద సంఖ్యలో వివిధ మార్గాల్లో బస్ భవన్ వద్దకు చేరుకున్నారు.

ఇందులో భాగంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ ఆర్టీసీ బస్సులో బస్ భవన్ వద్దకు చేరుకున్నారు.

నాటకీయ పరిణామాల అనంతరం కేటీఆర్, హరీష్ రావు, పద్మారావు గౌడ్, ఇతర నేతలు బస్ భవన్ లోపలికి వెళ్లారు.

పెంచిన ఛార్జీలను తగ్గించాలని వినతి పత్రం అందజేశారు.

**ప్రభుత్వం తక్షణమే ఆర్టీసీ బస్సు చార్జీలను ఉపసంహరించుకోవాలి**

**ఎట్టి పరిస్థితుల్లో ఆర్టీసీని ప్రైవేట్ పరం చేయవద్దు**

**ఆర్టీసీ కార్మికులు తరపున తాము ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాం**

కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా పెంచిన ఆర్టీసీ బస్ చార్జీలను నిరసిస్తూ బీఆర్ఎస్ తరపున “చలో బస్ భవన్” కార్యక్రమానికి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. మిగతా 2లో



## ఆర్టీసీ గురించి బీఆర్ఎస్ మాట్లాడితే నవ్వొస్తుంది





- జంట నగరాల్లోని ఆర్టీసీ బస్సుల్లో చార్జీలను పెంచుతూ ఇటీవలే ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే, పేదలపై పెను భారం మోపేలా చార్జీల పెంపును నిరసిస్తూ..బీఆర్ఎస్ ‘చలో బస్ భవన్’కు పిలుపునిచ్చింది.
- ఈ క్రమంలోనే బీఆర్ఎస్ నిరసనపై తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

# భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అపూర్వం



ఆయన మీడియాతో మాట్లాడారు. 2028 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే ఇండియాతో ద్వైపాక్షిక వాణిజ్యం వృద్ధికి లాంచ్ ప్యాడ్ వంటిదని అభివర్ణించారు. తద్వారా వారితో వ్యాపారం వేగంగా, సానుకూలంగా ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు ఏ దేశంతోనూ ఇంత ఉత్తమంగా వాణిజ్య ఒప్పందం చేసుకోలేదని చెప్పారు. తమకు అందుబాటులో ఉన్న అవకాశాలు సాటిలేనవని, వాటిని కొనసాగించాలన్నారు. ట్రేడ్ అగ్రిమెంట్స్‌ను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామన్నారు. భారత్‌లో వృద్ధి అంటే బ్రిటన్ ప్రజలకు మరిన్ని ఎంపికలు, అవకాశాలు, ఉద్యోగాలు అని తెలిపారు.బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ గురువారం భారత పీఎం మోడీతో భేటీ కానున్నారు. ముంబైలో జరిగే ఈ సమావేశంలో ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడం సహా పలు అంశాలపై డిస్కస్ చేయనున్నారు. అంతకుముందు ఆయన యష్ రాజ్ స్టూడియోలను సందర్శిస్తారు. అనేక మంది పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు. కాగా, యూకే ప్రధానిగా స్టార్మర్ బాధ్యతలు చేపట్టాక ఇండియాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

# ‘శాంతి’ గురించి నాకు తెలియదు.. నేనైతే ఏడు యుద్ధాలు ఆపా

వివిధ విభాగాలకు విజేతలను ప్రకటిస్తోంది. ఇప్పటికే వైద్య, భౌతిక, రసాయన శాస్త్రాల్లో నోబెల్ గ్రహీతల పేర్లను ప్రకటించిన విషయం తెలిసిందే. రేపు నోబెల్ శాంతి పురస్కారాన్ని ప్రకటించనున్నారు. ఈ నేపథ్యంలో నోబెల్ బహుమతి గెలుచుకోవడంపై ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.నోబెల్ బహుమతి గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు ట్రంప్ సమాధానమిస్తూ.. ‘నోబెల్ శాంతి బహుమతి వస్తుందో రాదో నాకు తెలియదు. మేమైతే ఏడు యుద్ధాలను ఆపాము. ఎనిమిదో యుద్ధం పరిష్కారానికి చాలా దగ్గరగా ఉన్నాము. రష్యా సమస్యను చివరికి పరిష్కరించుకుంటామని నేను అనుకుంటున్నా. చరిత్రలో ఎవరూ ఇన్ని యుద్ధాలను ఆపలేదు. నోబెల్ శాంతి బహుమతి కోసం ఇప్పటికే పలు దేశాలు నన్ను నామినేట్ చేశాయి. కానీ, నోబెల్ కమిటీ మాత్రం.. నాకు శాంతి బహుమతి రాకుండగా ఒక కారణాన్ని కనుగొంటోంది’ అంటూ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ట్రంప్ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.భారత్-పాక్ సహా ఏడు యుద్ధాల్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పుకుంటున్న విషయం తెలిసిందే. ఐక్యరాజ్యసమితి 80వ సాధారణ అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ట్రంప్, ప్రపంచ దేశాల నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఐక్యరాజ్యసమితి చేయాల్సిన పని.. తాను చేయాల్సి రావటం బాధాకరమంటూ ఐరాసపై విమర్శలు గుప్పించారు. ఏయే దేశాల మధ్య యుద్ధాల్ని ఆపింది.. ట్రంప్ వాటి జాబితా చదివి వినిపించారు. ‘కేవలం ఏడు నెలల్లో.. ఇతరులు అసాధ్యమని భావించే విధంగా ఏడు యుద్ధాల్ని ఆపాను. ఒకటి 31 ఏండ్లుగా, మరోటి 36 ఏండ్లుగా కొనసాగుతున్న సంక్షోభాలు’ అని అన్నారు. ఇజ్రాయెల్-ఇరాన్, భారత్-పాకిస్థాన్, రువాండా- డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, థాయిలాండ్-కంబోడియా, ఆర్మేనియా-అజర్‌బైజాన్, ఈజిప్ట్-ఇథియోపియా, సెర్బియా-కొసావో దేశాల మధ్య యుద్ధాలను ఆపానని అన్నారు. ఇప్పుడు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపుకు చాలా దగ్గర్లోనే ఉన్నామంటూ చెప్పుకుంటున్నారు.

# జగన్ పర్యటనలపై కక్ష సాధింపు

చంద్రబాబు ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ నాయకులు కురసాల కన్నబాబు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ పర్యటనలపై ప్రభుత్వ కక్ష సాధిస్తోందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాజకీయ పార్టీలకు ఉండే హక్కులను హరిస్తున్నారు అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్ కురసాల కన్నబాబు తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్ జగన్ పర్యటనలపై ప్రభుత్వ కక్ష సాధిస్తోంది. విశాఖ ఎయిర్‌పోర్టు మొదలుకుని ప్రతీ చోటా పోలీసులు అడ్డంకులు సృష్టిస్తున్నారు. మాజీ సీఎం కాన్వాయ్ వెనుక పార్టీ నాయకుల వాహనాలను అనుమతించడం లేదు. ప్రతీ చోటా ఆంక్షలు, నియంత్రణలు పెడుతున్నారు. అనకాపల్లి నుంచి మాకవరపాలెం వరకూ ప్రజలెవ్వరినీ రానివ్వడం లేదు.ప్రజలను అడ్డుకునేందుకు దాదాపు మూడు వేల మంది పోలీసులను పెట్టారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది. రాజకీయ పార్టీలకు ఉండే హక్కులను హరిస్తున్నారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారు. ప్రజా సమస్యలపై గలమెత్తితే సహించలేని పరిస్థితి కూటమి నేతలతో ఏర్పడింది. వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న పోలీసులు అని ఘాటు విమర్శలు స్తున్నారు.

# బీసీ రిజర్వేషన్లు ఓ సామాజిక విప్లవం

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జరిగిన పార్టీ జూమ్ మీటింగ్‌లో ఆయన సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ , రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేశాయని తెలిపారు. ఇదే విషయాన్ని పార్టీ శ్రేణులు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని తెలిపారు.అదేవిధంగా నేడు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలైందని.. ఎంపీటీసీ జెడ్పీటీసీ మొదటి విడత ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. ఈ ఎన్నికలను కాంగ్రెస్ శ్రేణులు సీరియస్‌గా తీసుకోవాలని పేర్కొన్నారు. ఇక దేశ వ్యాప్తంగా ‘ఓట్ చోరీ’ అంశంపై ఏఐసీసీ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని తెలిపారు. అక్టోబరు 15 నాటికి తెలంగాణ వ్యాప్తంగా సంతకాల సేకరణ చేపట్టి ఏఐసీసీకి పంపాలన్నారు. ప్రతి గ్రామానికి 100 చొప్పున సంతకాల సేకరణ చేయాలన్నారు. డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఇంచార్జీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సంతకాల సేకరణ పూర్తి చేయాలని మహేశ్ కుమార్ దిశానిర్దేశం చేశారు.

# నిరుద్యోగుల ఉసురుపోసుకోవద్దు

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడుతూ వారు ఉసురుపోసుకోవద్దని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. గన్‌పార్క్ అమరవీరుల స్తూపం వద్ద గ్రూప్-1 అభ్యర్థులు చేపట్టిన ఆందోళనలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల త్యాగఫలితమే ప్రత్యేక తెలంగాణ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంతానికి పోయి గ్రూప్-1 అభ్యర్థుల ఉద్యోగాల విషయంలో డివిజన్ బెంచ్ హైకోర్టు, ఆపై సుప్రీంకోర్టుకు వెళ్లి బేషజాలకు పోవద్దన్నారు. ప్రభుత్వం చేసిన నియామక ప్రక్రియలో ప్రతి అడుగులో తప్పులు ఉన్నాయని విమర్శించారు.ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అనేక అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అశోక్‌నగర్‌లో పర్యటించి నిరుద్యోగులకు ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆరోపించారు. ప్రభుత్వం పారదర్శకంగా పరీక్షలు పెట్టి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అమలు చేయడంలో విఫలమైందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పాత ఉద్యోగాలను ఇచ్చి కొత్త ఉద్యోగాలు కల్పించకుండా నిరుద్యోగులు, విద్యార్థులను మోసం చేస్తోందన్నారు.ఈ విషయంలో ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడాలన్నారు. మిమ్మల్ని చూసి విద్యార్థులు, నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, వారికి అన్యాయం చేయవద్దన్నారు. కోర్టుల్లో నిరుద్యోగుల ఆవేదనను జడ్జీలకు అర్థమయ్యేలా పోరాటం చేస్తామన్నారు. గ్రూప్-1 నియామకాలు రద్దు చేసి మళ్లీ కొత్త పరీక్షలు నిర్వహించాలని ఆమె డి మాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, నిరుద్యోగులు, జాగృతి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ గురించి బీఆర్ఎస్ మాట్లాడితే నవ్వొస్తుంది

జంట నగరాల్లోని ఆర్టీసీ బస్సుల్లో చార్జీలను పెంచుతూ ఇటీవలే ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే, పేదలపై పెను భారం మోపేలా చార్జీల పెంపును నిరసిస్తూ..బీఆర్ఎస్ ‘చలో బస్ భవన్’కు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ నిరసనపై తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అసలు ఆర్టీసీని విధ్వంసం చేసిందే బీఆర్ఎస్ ప్రభుత్వమని ఫైర్ అయ్యారు. మళ్లీ నేడు వారు చార్జీల పెంపు, ఆర్టీసీ కార్మికుల కష్టనష్టాలపై మాట్లాడుతుంటే నవ్వొస్తుందని అన్నారు.నాడు 40 రోజుల పాటు ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేస్తే పట్టించుకోని బీఆర్ఎస్ నాయకులకు ఆర్టీసీ గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా అని ప్రశ్నించారు.

# నేను అలా అనలేదు.. ప్రధాని మోదీ నా మాటలను వక్రీకరించారు

2008 నాటి ముంబై ఉగ్రదాడుల (26/11) అనంతరం నాటి యూపీఏ ప్రభుత్వం స్పందించిన తీరుపై ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపాయి. ప్రధాని ఆరోపణలను కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ హోంమంత్రి పి. చిదంబరం తీవ్రంగా ఖండించారు. ప్రధాని మోదీ తన వ్యాఖ్యలను పూర్తిగా వక్రీకరించారని, ఆయన చెప్పిన మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేశారు. ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, 26/11 దాడుల తర్వాత ప్రతీకారం తీర్చుకోవడానికి భారత సైన్యం సిద్ధంగా ఉన్నప్పటికీ, ఓ విదేశీ శక్తి ఒత్తిడి కారణంగా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందని ఆరోపించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్‌కు చెందిన ఓ సీనియర్ నేతే ఇటీవలి ఇంటర్వ్యూలో వెల్లడించారని, పేరు చెప్పకుండా చిదంబరాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.ప్రధాని ఆరోపణలపై గురువారం ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా చిదంబరం స్పందించారు. “ప్రధాని మోదీ చెప్పిన మాటలు పూర్తిగా తప్పు. ఆయన ఆ మాటలను ఊహించుకుని, వాటిని నాకు ఆపాదించడం నిరాశ కలిగించింది” అని పేర్కొన్నారు. ప్రధాని ప్రస్తావించినట్టుగా సైన్యాన్ని ఆపాలని ఏ విదేశీ శక్తి ఒత్తిడి చేయలేదని ఆయన స్పష్టం చేశారు.

# రైతుకు ధర దక్కాలి... వినియోగదారుడికి ధర తగ్గాలి... ఇదే మన లక్ష్యం

ఈ సమావేశానికి మంత్రి అచ్చెన్నాయుడు, పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు.

మార్కెట్ యార్డుల ఆధునికీకరణకు మాస్టర్ ప్లాన్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 218 వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సమగ్రమైన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మార్కెట్ యార్డుల పరిధిలోని ఖాళీ స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. “మార్కెట్ యార్డుల్లో కోల్డ్ చైన్ వ్యవస్థలు, అగ్రి ప్రాసెసింగ్ యూనిట్లు వంటివి ఏర్పాటు చేయాలి. దీనివల్ల పంట నిల్వ సామర్థ్యం పెరిగి, రైతులకు మెరుగైన ధర లభిస్తుంది” అని ఆయన పేర్కొన్నారు. రైతు బజార్లను పూర్తిస్థాయిలో ఆధునికీకరించాలని, పట్టణ ప్రాంతాల్లో అవసరమైన భూమిని అంచనా వేయాలని చెప్పారు. రైతు బజార్లకు అనుసంధానంగా మొబైల్ రైతు బజార్లను ఏర్పాటు చేసే ఆలోచనను పరిశీలించాలని తెలిపారు. నిధుల సమీకరణ కోసం మార్కెట్ కమిటీలు, రైతు బజార్లను కలిపి ఒక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇటీవల పత్తికొండలో టమాటో ధరలు పడిపోయిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అలాంటి పరిస్థితుల్లో పంటను నేరుగా రైతు బజార్లకు తరలించి ప్రజలకు అందుబాటు ధరలకు అందించే ఏర్పాట్లు చేయాలన్నారు.

రసాయనాలకు చెక్.. సేంద్రియ సాగుకు జై

రసాయన ఎరువులు, పురుగుమందుల మితిమీరిన వాడకంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. “ఎక్కువ యూరియా వేస్తే ఎక్కువ దిగుబడి వస్తుందనే అపోహతో రైతులు భూసారాన్ని దెబ్బతీస్తున్నారు. ఈ ఉత్పత్తుల వల్ల ప్రజల ఆరోగ్యం కూడా పాడవుతోంది. ఈ విధానానికి స్వస్తి పలకాలి” అని అన్నారు. 2026 ఖరీఫ్ నాటికి సేంద్రీయ సాగును గణనీయంగా పెంచేలా, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేలా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. భూసారాన్ని పెంచే పోషకాలపై దృష్టి సారించి, ప్రకృతి సేద్యం వల్ల కలిగే ఆర్థిక, ఆరోగ్య ప్రయోజనాలను రైతులకు వివరించాలని చెప్పారు. రైతులకు అన్ని రకాల సేవలు అందించేలా రైతు సేవా కేంద్రాలను పునర్వ్యవస్థీకరించాలని తెలిపారు.

రబీకి పక్కా ప్రణాళిక.. ఎరువుల పంపిణీపై కఠిన వైఖరి

రబీ సీజన్‌కు ఎరువుల కొరత లేకుండా చూడాలని, పంపిణీలో పారదర్శకత పాటించాలని సీఎం స్పష్టం చేశారు. అధికారులు రబీకి 23 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని వివరించారు.

దీనిపై సీఎం స్పందిస్తూ, “భూసార పరీక్షల నివేదికల ఆధారంగా రైతులకు ఎంత ఎరువు అవసరమో నిర్దేశించాలి. సాగు విస్తీర్ణాన్ని బట్టి సరఫరా జరగాలి. ఆధార్ ఆధారితంగానే యూరియా పంపిణీ చేసి, అక్రమ రవాణాను అరికట్టాలి. ప్రతి రైతు, కౌలు రైతుకు ఎంత యూరియా ఇచ్చారనే దానిపై పక్కా రికార్డులు నిర్వహించాలి” అని కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది ధాన్యం సేకరణ లక్ష్యం గత ఏడాదితో పోలిస్తే 44 శాతం అధికంగా 51 లక్షల మెట్రిక్ టన్నులుగా నిర్దేశించినట్లు అధికారులు తెలపగా, రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు.

ప్రత్యామ్నాయ పంటలు.. అనుబంధ రంగాలపై దృష్టి

ఈ సమీక్షలో, ప్రధాని ప్రారంభించనున్న ‘పీఎం ధన్ ధాన్య కృషి యోజన’పై కూడా చర్చించారు. ఈ పథకం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. సెరీకల్చర్ (పట్టు పరిశ్రమ) రంగంలో కర్ణాటకతో పోలిస్తే ఏపీ వెనుకబడి ఉండటంపై విశ్లేషణ చేయాలన్నారు. పట్టు ఉత్పత్తి యంత్రాలను ఎంఎస్‌ఎంఈల ద్వారా సబ్సిడీపై అందించాలని, ఈ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారం కూడా తీసుకోవాలని చెప్పారు. ఉల్లి, టమాటో, మిర్చి వంటి పంటల విషయంలో ధరలు పడిపోకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో జీలుగు బెల్లం, వెదురు ఉత్పత్తులను అరకు కాఫీ తరహాలో ప్రోత్సహించాలని, పుట్టగొడుగుల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి వివిధ పంటల మద్దతు ధరల పోస్టర్‌ను ముఖ్యమంత్రి విడుదల చేశారు.

# పెంచిన బస్ చార్జీలు వెంటనే తగ్గించాలి

ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు పెద్ద సంఖ్యలో వివిధ మార్గాల్లో బస్ భవన్ వద్దకు చేరుకున్నారు. ఇందులో భాగంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ ఆర్టీసీ బస్సులో బస్ భవన్ వద్దకు చేరుకున్నారు. నాటకీయ పరిణామాల అనంతరం కేటీఆర్, హరీష్ రావు, పద్మరావు గౌడ్, ఇతర నేతలు బస్ భవన్ లోపలికి వెళ్లారు. అనంతరం పెంచిన ఛార్జీలను తగ్గించాలని వినతి పత్రం అందజేశారు.బస్ భవన్ నుంచి బయటకు వచ్చిన తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తాము ఆర్టీసీ కార్మికులు తరపున తాము ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నామని.. ఎట్టి పరిస్థితుల్లో ఆర్టీసీని ప్రైవేట్ పరం చేయవద్దని కోరినట్లు తెలిపారు. అలాగే పేద సామాన్య ప్రజలపై పెంచిన బస్సు ఛార్జీలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, పెంచిన చార్జీలను వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోందని ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పుకొచ్చారు. అలాగే మహిళకు ఫ్రీ బస్సు పథకం ప్రభుత్వ నిర్ణయమే కాబట్టి.. ఫ్రీ బస్సుతో నష్టం వస్తుందని చెబుతూ.. సామాన్య ప్రజలపై ఛార్జీల భారం వేయడం సరికాదని ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో చెప్పుకొచ్చారు.ప్రభుత్వం అడ్డగోలుగా పెంచిన బస్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్, ఆర్టీసీ బస్సులో చార్జీల పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చలో బస్ భవన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ క్రమంలోనే నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు ఆర్టీసీ బస్సులో బస్ భవన్ వద్దకు చేరుకున్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్ , స్థానిక ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో పాటుగా పలువురు బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు, బస్ భవన్ చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే బస్ భవన్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ అడ్డగోలుగా పెంచిన ఆర్టీసీ బస్ చార్జీలను నిరసిస్తూ బీఆర్ఎస్ తరఫున చలో బస్ భవన్ కార్యక్రమానికి పిలుపునిచ్చామని తెలిపారు.మహిళలకు ఉచితమని చెప్పి పురుషులకు టికెట్ ధరలు పెంచారని విమర్శించారు. అదేవిధంగా విద్యార్థుల బస్సు పాస్ ధరలు పెంచారని మండిపడ్డారు. ఇలా ధరలు పెంచితే సామాన్య కుటుంబం మీద భారం పడదా? అని ప్రశ్నించారు. మధ్యతరగతి కుటుంబాలకు ధరలు పెంచి పీక్కు తింటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే పెంచిన బస్ ఛార్జీలనును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో పాటుగా పలువురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆర్టీసీ ఎండి నాగిరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా పెంచిన చార్జీలు తగ్గించాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున లేఖ అందజేశారు. కాగా ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు ముఠా జై సింహ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.సిటీ బస్సులో పెంచిన చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ‘చలో బస్ భవన్’ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ చేపట్టింది. తీవ్ర నిర్బంధాల నడుమ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, వాణి దేవి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్, లక్ష్మారెడ్డి, పార్టీ నేతలు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి బస్ భవన్ చేరుకున్నారు. అనంతరం టీజీఎస్ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కేటీఆర్, హరీశ్, సబిత, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు భేటీ అయ్యారు. గ్రేటర్ పరిధిలో పెంచిన ఆర్టీసీ చార్జీలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ తరఫున లేఖ అందజేశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకం కింద ప్రభుత్వం రూ.1353 కోట్లు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఆర్టీసీ ఎండీ బీఆర్ఎస్ నేతలకు తెలిపారు. కేసీఆర్ హయాంలో రూ.9246 కోట్ల ఆర్టీసీ గ్రాంట్‌ను విడుదల చేశారని ఆర్టీసీ ఎండీకి కేటీఆర్ తెలిపారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీని ముంచేలా కనబడుతున్నదని ఆరోపించారు. మొత్తంగా సంస్థను ప్రైవేటుకు అప్పగించే కుట్ర చుస్తున్నదని చెప్పారు. పెంచి బస్ చార్జీలను తగ్గించాలని చెప్పారు.

# ‘మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే.. పేదవారికి వైద్యం ఎలా అందుతుంది?’

మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోరుకు సిద్ధం అయ్యారు. గత ప్రభుత్వంలో నిర్మాణం ప్రారంభమైన నర్సీపట్నం వైద్య కళాశాలను ఆయన స్వయంగా సందర్శించించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలను తీసుకొచ్చాం.ప్రైవేట్ ఆస్పత్రులు ఎక్కువ ఛార్జీ చేస్తే.. తట్టుకోవడం పేదవాళ్లకు అసాధ్యం.అందుకే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం.. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తెచ్చింది.అలాంటి ఆధునిక దేవాలయాలను ఎందుకు ప్రైవేట్ పరం చేస్తున్నారు.అంతా ప్రైవేట్ పరం చేస్తే పేదవారికి వైద్యం ఎలా? దగాపడకుండా పేదవారు దగా పడకుండా ఎలా ఆపుతారు.పేదవాళ్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 17మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తెచ్చాం.నర్సీపట్నంలో 52 ఎకరాల్లో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టాం.కోవిడ్ సంక్షోభంలోనూ రూ.500కోట్లు ఖర్చు చేశాం .ఈ మెడికల్ కాలేజీలో పూర్తయితే 600 బెడ్లతో పేదలకు ఉచిత వైద్యం అందేది.ఏడాదికి 150 మెడికల్ కాలేజీ సీట్లను అందుబాటులోకి తెచ్చాం.అలాంటి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తే పేదవారికి వైద్యం ఎలా అందుతుంది.చంద్రబాబు పేదవాడికి అన్యాయం చేస్తున్నారు.విజయనగరం,పాడేరు మెడికల్ కాలేజీలు క్లాసులు ప్రారంభమయ్యాయి.చంద్రబాబును అడుగుతున్నాం.. చంద్రబాబు ఉత్తరాంధ్రలో నాలుగు మెడికల్ కాలేజీల పరిస్థితులు ఇవి.ఈ నాలుగు మెడికల్ కాలేజీ కాకా.. ఐటీడీఏ పరిధిలోని మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మాణంలో ఉన్నాయి.పలు మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణాలు పూర్తయ్యాయి.17 మెడికల్ కాలేజీల్లో ఏడు మెడికల్ కాలేజీలు పూర్తయ్యే పరిస్థితి కనిపించింది.అందులో ఐదు మెడికల్ కాలేజీల్లో 2023-24 క్లాసులు ప్రారంభమయ్యాయి. పేదవాళ్ల చదువుకునేందుకు, మెడిసిన్ చదివేందుకు మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయిఅలాంటి కోట్లాది మందికి వైద్యం,విద్య అందించే ఆధునిక దేవాలయాల్ని దగ్గరుండి చంద్రబాబు అమ్మేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారుమొత్తం మెడికల్ కాలేజీలకు ఐదేళ్లలో ఐదుకోట్లు.. ఏడాదికి వెయ్యి కోట్లు ఖర్చు చేయలేరా? చంద్రబాబుఅమరావతిలో లక్ష ఎకరాలు సేకరించి.. అక్కడ రోడ్లు వేయడానికి, డ్రైనేజీలు కట్టడానికి,కరెంట్,నీళ్లు ఇవ్వడానికి మొత్తం యాభైవేల ఎకరాలు.. ఎకరాకు రెండు కోట్లు చొప్పున మొత్తం లక్షకోట్లు కావాలని చెప్పిన చంద్రబాబు.. మెడికల్ కాలేజీలకు రూ. 4,500 కోట్లు ఖర్చు చేయలేరా?ఇప్పుడు యాభైవేల ఎకరాలు సరిపోవు.. మరో యాభైవేల ఎకరాలు కావాలని తీసుకుంటున్నారుఇలా అమరావతి మొత్తంగా లక్ష ఎకరాలు.. రెండు లక్షల కోట్లు ఖర్చు పెట్టేందుకు సిద్ధమవుతూ.. 70వేల కోట్ల రూపాయల టెండర్లు పిలిచాం అని చెప్పుకుంటూ.. కోట్లాది మందికి మేలు చేసే మెడికల్ కాలేజీలకు,ఉచితంగా వైద్యం అందించే మెడికల్ కాలేజీలకు..ఏడాదికి వెయ్యికోట్లు ఐదేళ్లకు ఐదువేల కోట్లు ఖర్చు పెట్టలేక.. ప్రైవేట్ పరం చేస్తున్నారా? చంద్రబాబు.అందుకే రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నాంఇందులో భాగంగా నర్సీపట్నానికి సంబంధించి సీనియర్ నేత,ఎమ్మెల్యే,స్పీకర్ చంద్రబాబులా తప్పుడు మాటలు మాట్లాడుతున్నారుఅబద్ధాలు చెబుతూ.. తాను కూడా చంద్రబాబు కంటే నాలుగు ఆకులే ఎక్కువే అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. రుజువు చేసుకుంటున్నారుదీన్ని వ్యతిరేకిస్తూ చంద్రబాబుకు బుద్ధిరావాలి’ అని యాజిటేషన్ కార్యక్రమం చేస్తున్నాం. ఇదే నర్సీపట్నం నేత,స్పీకర్‌కు చెబుతున్నాను.. అబద్ధాలు చెప్పడం,మోసం చేయడం,ఎంతవరకు ధర్మం అని అడుగుతున్నాం.

# 100 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ

కలెక్టరేట్‌లో ఆయన చెక్కులు అందజేశారు.చేపల వేటకు వెళ్లి 18 మంది మత్స్యకారులు మృతి చెందారు. దీంతో వారి కుటుంబాలకు బీమా చెక్కులు అందించారు. 18 కుటుంబాలకి రూ. 5 లక్షల చొప్పున బీమా సాయం అందజేశారు.ఇక ఈ సమావేశంలో మత్స్యకారులు పలు సమస్యలను పవన్ దృష్టికి తీసుకొచ్చారు. అయితే వారు చెప్పిన ప్రతి సమస్యను, అభిప్రాయాలను నోట్ చేసుకున్నారు.. ఉప్పాడ ప్రాంత మత్స్యకారులు తెలిపిన పారిశ్రామిక కాలుష్యంపై పొల్యూషన్ ఆడిట్ చేపట్టాలని పీసీబీ అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. 100 రోజుల్లోగా ఈ సమస్య పరిష్కారానికి అవసరమైన నిర్ణయం తీసుకొంటామని చెప్పారు. పరిష్కార మార్గాలు సూచించే ప్రక్రియలో పరిశ్రమలు, మత్స్యశాఖ, పీసీబీ, పరిశ్రమల ప్రతినిధులు, మత్స్యకారులు, ఎన్జీవోలు.. స్టేక్ హోల్డర్స్ అందరినీ భాగం చేస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు.సముద్రంలో వేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలిచింది. కాకినాడ జిల్లాకు చెందిన 18 బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ప్రకటించింది.ఈ మేరకు, ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 90 లక్షల పరిహారాన్ని కూటమి ప్రభుత్వం మంజూరు చేసింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని, బాధిత కుటుంబాలకు తక్షణ సాయం అందేలా కీలక పాత్ర పోషించారు.సముద్రంలోకి చేపల వేటకు వెళ్లి, దురదృష్టవశాత్తు ప్రాణాలు విడిచిన ఈ మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. మత్స్యకారుల కుటుంబాలకు అండగా నిలిచి, పరిహారం మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ ఆర్థిక సాయం బాధిత కుటుంబాలకు కొంతమేర ఊరట కలిగించనుంది.నిరసనగా బీఆర్ఎస్ ‘చలో బస్ భవన్’కు పిలుపునిస్తే మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నేతలను హౌస్ అరెస్ట్ చేయడం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతల అరెస్టులు అప్రజాస్వామికం, కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి ఇదొక నిదర్శనమని అన్నారు. అరెస్టు చేసిన వారిని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.20 నెలల పాలనలో 5 సార్లు బస్సు చార్జీలు పెంచారని ఆరోపించారు. భార్యకు ఫ్రీ అని భర్తలకు, విద్యార్థులకు టికెట్ డబుల్ చేశారని ఆరోపించారు. ఇప్పటికే జీవో నెంబర్. 53, 54లతో కొత్త వాహనాలపై లైఫ్ ట్యాక్స్ పెంచి ప్రజలపై భారం వేశాడని ఫైర్ అయ్యారు. ఇలా వాహన లైఫ్ టైం టాక్సులు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం ద్వారా ప్రజల రక్తాన్ని పీల్చుతున్నాడని ధ్వజమెత్తారు. నగరానికి తలమానికంగా ఉన్న మెట్రో రైలును ఆగం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో తాము శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు కూడా లేదా అని ప్రశ్నించారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా.. ఎమర్జెన్సీ పాలనా.. అని మండిపడ్డారు.ప్రజాస్వామ్య పాలన అని రేవంత్ రెడ్డి రాక్షస పాలన సాగిస్తుండని అన్నారు. మాటల్లో రాజ్యాంగ రక్షణ.. చేతల్లో రాజ్యాంగ భక్షణ అంటూ సెటైర్లు వేశారు. టికెట్ ధరల పెంపుపై బస్సులో ప్రయాణించి ఆర్టీసీ ఎండీని కలిసి వినతిపత్రం ఇచ్చే అవకాశం ప్రజా ప్రతినిధులుగా తమకు లేదా అన్ని ప్రశ్నించారు. తెలంగాణలో హక్కులను కాలరాస్తున్న రేవంత్ రెడ్డి దుష్ట పాలన రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని అన్నారు. ప్రశ్నిస్తే కేసులు, గొంతెత్తితే దాడులు, ప్రజాప్రతినిధుల హౌజ్ అరెస్టులు, మీడియాపై కఠిన ఆంక్షలు.. ఇదేమి రాజ్యం రేవంత్‌రెడ్డి అంటూ ఫైర్ అయ్యారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి నేడు.. ఆ ప్రజాస్వామ్యాన్నే ఖూనీ చేశారని అన్నారు. ప్రభుత్వ అణచివేతలు, నిర్బంధాలు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు బెదరదని తెలిపారు.

# మద్యం కేసులో ఎంతటివారున్నా చర్యలు తప్పవు

స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.తెనాలికి చెందిన కొడాలి శ్రీనివాస్‌కు ఈ నకిలీ మద్యం కేసుతో సంబంధం ఉందని చెప్పారు. జయచంద్రా రెడ్డి అనే వ్యక్తికి కూడా భాగస్వామ్యం ఉందని, ఇబ్రహీంపట్నానికి చెందిన జనార్దన్ అనే వ్యక్తి షాపులపైనా తనిఖీలు జరిగాయన్నారు. జనార్దన్ సోదరుడు అద్దెపల్లి జగన్ మోహన్ రావును కూడా అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఇబ్రహీంపట్నంలోని ఏఎన్ఆర్ బార్‌కు ఈ కేసుతో సంబంధం ఉందని టీడీపీకి చెందిన జయచంద్రారెడ్డిపై వెంటనే పార్టీ పరంగా చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు.అంతేకాదు నిర్లక్ష్యం వహించిన ఎక్సైజ్ ఎస్ఐని సస్పెండ్ చేశామన్నారు. ఈ ఘటన బాధ్యులపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా నకిలీ మద్యం కేసుతో సంబంధం ఉన్న తెనాలికి చెందిన కొడాలి శ్రీనివాసరావుపై వైసీపీ ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని మంత్రి రవీంద్ర వ్యాఖ్యానించారు.ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన నకిలీ మద్యం వ్యవహారంపై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రంగా స్పందించారు. ఈ అంశాన్ని అడ్డం పెట్టుకుని జగన్ దుర్మార్గపు రాజకీయాలకు తెరలేపారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఎవరు, ఎలా మరణించినా దాన్ని నకిలీ మద్యానికి ముడిపెట్టి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయాలని టెలీ కాన్ఫరెన్స్‌ల ద్వారా జగన్ తన పార్టీ శ్రేణులకు సూచిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అన్నమయ్య జిల్లా ములకలచెరువులో ఈ నెల 3న నకిలీ మద్యం తయారీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నివేదిక ఇచ్చారని మంత్రి తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు దాడులు నిర్వహించి, నకిలీ మద్యం సరఫరా చేసే వ్యాన్‌లను గుర్తించారని చెప్పారు. ఈ దాడుల్లో 30 క్యాన్ల స్పిరిట్‌ను స్వాధీనం చేసుకున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో సమగ్ర విచారణకు ఉత్తర్వులు జారీ చేశామని స్పష్టం చేశారు.ఈ నకిలీ మద్యం దందా వెనుక ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంకు చెందిన అద్దేపల్లి జనార్దన్ రావు ప్రధాన సూత్రధారిగా ఉన్నారని కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఇతనికి ఇబ్రహీంపట్నంలో మద్యం దుకాణాలు ఉన్నాయని, రాక్ స్టార్, ఆంధ్ర వైన్స్ అనే రెండు కంపెనీల పేర్లతో ఈ వ్యవహారం నడిపినట్లు గుర్తించామన్నారు. ఈ కేసులో తెనాలికి చెందిన కొడాలి శ్రీనివాస్‌తో పాటు తమిళనాడు, ఒడిశా రాష్ట్రాలకు చెందిన మరికొందరి ప్రమేయం కూడా ఉందని తెలిపారు.ఈ ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న జయచంద్రారెడ్డిని ఇప్పటికే పార్టీ నుంచి సస్పెండ్ చేశామని మంత్రి గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో డిస్టిలరీలను కబ్జా చేశారని విమర్శించారు. ప్రస్తుతం ఎక్సైజ్ శాఖ పకడ్బందీగా పనిచేస్తోందని, రాష్ట్రంలో అన్ని బ్రాండ్ల మద్యం అందుబాటులో ఉందని ఆయన స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత 600 మంది చనిపోయారని చెబుతూ జగన్ తన రాజకీయ జీవితాన్ని శవయాత్రలతోనే ప్రారంభించారని కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. సిబ్బంది అందిస్తున్న సేవలతోపాటు జాతీయ విపత్తుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేందుకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అధికారులను కోరారు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ‘సచేత్ యాప్’ ను ప్రతి ఒక్కరూ డౌన్ లోడ్ చేసుకునేలా చైతన్యం కలిగించాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ రెస్క్యూ సిబ్బందికి క్లిష్టమైన సమయాల్లో రోప్స్, గ్యాస్ కట్టర్స్, జాకెట్ వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని కోరారు. న్యూఢిల్లీలోని ఎన్డీఎంఏ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ) సంస్థ ప్రధాన కార్యాలయాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ సందర్శించారు.

# అయ్యో ఎంత దౌర్భాగ్యం అర్హత ఉన్న అందని పింఛన్...

**- నిరుపేద గిరిజన మహిళ పెన్షన్ కు అనర్హురాలా !!**
**- ధనవంతులకు భూస్వాములకు పింఛన్లు అవసరమా!!**
**- మూల్ నివాసి సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్జ వై కుమార్**

గాయత్రి వార్తలు:
భూములు ఇల్లు ఉన్న బడా బాబులకు లక్షాధికారులకు పెన్షన్లను అందజేస్తున్న ప్రభుత్వం , కనీస అవసరాలు కూడా నోచుకోని గిరిజనులకు పెన్షన్ అందించడంలో వివక్షత చూపడం ఎంతవరకు సమంజసమని మూల్ నివాసి సంగ్ రాష్ట్ర కార్యదర్శి వై కుమార్ ప్రశ్నించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం లింగేటి పంచాయతీ చిలకలమామిడి గ్రామానికి చెందిన తిమిరే. రాజమ్మ కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కనిపించిన అధికారుల్ని చేతులెత్తి మొక్కుతున్న పెన్షన్ మంజూరు చేయడంలో వెనకడుగు వేస్తున్నారు. తన కంటే చిన్న వయసు గలవారు ప్రతినెల తన కళ్ళ ఎదురు పిన్షన్ తీసుకుంటుంటే బరువెక్కిన తన గుండెతో చెప్పులు అరిగేలా తిరగని కార్యాలయం లేదు చెప్పని అధికారులు లేరని బోరున ఆ తల్లి విలపిస్తుంటే కనీసం స్పందించలేని స్థితిలో స్థానిక సచివాలయ సిబ్బంది చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. పేదల ప్రభుత్వమని చెప్పుకునే పరిస్థితి తప్ప ఇటువంటి పేదలకు ఎక్కడ న్యాయం జరిగే పరిస్థితి కనిపించడం లేదనీ. తిరిగి తిరిగి పాపం నాకు న్యాయం చేసే అధికారి లేరేమో అని తనకు తానే కుమిలిపోయే పరిస్థితి నెలకొంది. 60 సంవత్సరాలు కావస్తున్న పెన్షన్ ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వాలు వ్యవహరిస్తుంది అంటే పేదవాళ్ల పై ఈ ప్రభుత్వాలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో ననిఅర్థం చేసుకోవచ్చు. అధికారుల నిర్లక్ష్యం ప్రభుత్వానికి శాపంగా మారుతుంది. ఇప్పటికైనా సచివాలయ సిబ్బంది ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని త్వరితగతంగా పరిష్కరించే దిశగా వెళ్లాలని లేని



పక్షంలో ఈ తల్లి ఆవేదనను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లే పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు.

# జిల్లాస్థాయిలో మొదటి బహుమతి సాధించిన గీతం స్కూల్

గాయత్రి వార్తలు:
ప్రకాశం జిల్లా క్విజ్ కాలేజీలో మూడు రోజులపాటు ఐ ఎస్ ఆర్ ఓ క్విజ్ ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో సైన్స్ ఎక్స్పో. డ్రాయింగ్ కాంపిటీషన్. పోస్టర్ మేకింగ్ పోటీలు జరగగా స్థానిక సింగరాయకొండ కు చెందిన



గీతం స్కూల్ విద్యార్థులు జిల్లాలో సైన్స్ ఎక్స్పోలో జిల్లా స్థాయిలో మొదటి ప్రైజ్ సొంతం చేసుకొని మరోసారి చత్త చాటారు. అదేవిధంగా మిగతా కాంపిటీషన్లో ఏడు ప్రైజ్ సొంతం చేసుకుని గీతం అంటే టెక్నాలజీ టెక్నాలజీ అంటే గీతమని మరోసారి నిరూపించారు ఐ ఎస్ ఆర్ ఓ టీం ఒక చిన్న గ్రామంలో సైన్స్ టెక్నాలజీకి సంబంధించి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గీతం స్కూల్ యాజమాన్యానికి అలాగే విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అలాగే ప్రైజ్ సాధించిన విద్యార్థులకు గీతం స్కూల్ చైర్మన్ లక్ష్మణ్ ప్రిన్సిపల్ తాజీరుద్దీన్ అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

# పేర్ని నాని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి- అంజూరు చక్రధర్

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
రిపోర్టర్ : రంజిత్ చిత్తూరి



జనసేనపార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై వాస్తవాలు తెలుసుకోకుండా పిచ్చి పిచ్చి ప్రేలాపనులు చేస్తే, జనసేన కార్యకర్తలు ఊరుకోరు అని,వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానీని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ హెచ్చరించారు ఈ సందర్భంగా అంజూరు చక్రధర్ మాట్లాడుతూ, తంబళ్లపల్లె నియోజకవర్గంలో కల్తీ మద్యం తయారు చేస్తున్న వారిని ప్రభుత్వం పట్టుకుందని, బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేసిందని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఈ పని మీరు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. లిక్కర్స్ స్కాంలో వేలకోట్లు దోచేసి, ఇప్పుడు జైలు ఊచలు లెక్కపెడుతున్నారని ఆరోపించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్కడా కనబడటం లేదంటూ మాజీ మంత్రి పేర్ని నాని విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సాక్షి టీవీ సాక్షి పేపర్ చూడడం మానేస్తే మా జనసేన ని ఎక్కడ తిరుగుతున్నారో తెలుస్తుంది.సుగాలి ప్రీతి హత్య విషయంలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఈ కేసు విచారణ కనీసం కానిస్టేబుల్ కు కూడా ఇవ్వలేదన్నారు. అదే తమ కూటమి పాలనలో విచారణ చేయడానికి ఈ కేసును సిబిఐ కి అప్పగించడం మీకు కనపడలేదా అని సూటిగా ప్రశ్నించారు. కల్తీ మద్యంతో జనాల ప్రాణాలు తీసిన వైసీపీ నేతలకు, కూటమి నేతలను విమర్శించే అర్హత లేదన్నారు అంజూరు చక్రధర్ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి జనసేన పార్టీ శ్రీకాళహస్తి

# నిరంతరాయంగా 64 వారం పేట బ్రదర్స్ అన్నదాన కార్యక్రమం

- శ్రీకాళహస్తి, గాయత్రీ వార్తలు:

గాయత్రి వార్తలు:



శ్రీకాళహస్తిలో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమము శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 64 వ వారం శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమమును డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, మనీ ,నవీన్, ముని చంద్ర, దినేష్, రాజా, తేజ, చందు,సాయి, గోపి , ప్రభాకర్ వీర మహిళ బత్తెమ్మ, పద్మ, శకుంతలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పిద్దాం

**- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలు**

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
రిపోర్టర్ - మునిరత్నం

ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పిద్దామని శ్రీరామ్ నగర్ కాలనీ యు పి హెచ్ సి సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలు అన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0 తగ్గించిన సందర్భంగా పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ యు.పి.హెచ్.సి సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలు సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. జీఎస్టీ సవరణలతో ఆరోగ్యానికి సంబంధించిన మెడిసిన్స్, మెడికల్ కిట్లు ధరలు తగ్గించి ప్రజలందరి ఆరోగ్య భద్రత కల్పించడం కోసం కృషిచేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి బీమా, ఆరోగ్యానికి సంబంధించి ఆపరేషన్ కిట్లను, తదితర వస్తువులను తగ్గించడంతో ఆపరేషన్ ఖర్చులు కూడా తగ్గుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది,



ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో విజిబుల్ పోలీసింగ్, ఏరియా డామినేషన్

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
రిపోర్టర్ : మునిరత్నం



శ్రీకాళహస్తి పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా గురువారం సాయంత్రం 6 గంటల నుండి పట్టణ ప్రధాన వీధులలో పోలీసులు విజిబుల్ పోలీసింగ్, ఏరియా డామినేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొని పట్టణంలోని రహదారులు, ముఖ్యమైన ప్రాంతాల్లో పర్యటించారు. ముఖ్యంగా రక్షణ అనేది సులభంగా, స్వేచ్ఛగా సామాన్య ప్రజలకి దొరుకుతుందనే నమ్మకాన్ని పెంపొందించడం, మరియు చట్టవ్యవస్థ బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

# ఇండస్ట్రియల్ హబ్‌గా కరేడు

**- పోర్టు ఆధారిత పరిశ్రమలతో ఉపాధి, ఉద్యోగావకాశాలు**
**- వేగవంతంగా భూసేకరణ 515 ఎకరాలకు అవార్డు పాస్**
**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**

గాయత్రి వార్తలు:
పోర్టు ఆధారిత పరిశ్రమల రాకతో కరేడు గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయని, ఇక్కడ ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. మొత్తం 4800 ఎకరాల భూసేకరణ అవసరం కాగా ఇప్పటివరకు 515 ఎకరాలకు సంబంధించి రైతులకు అవార్డు పాస్ చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరింత వేగంగా భూసేకరణ కొనసాగిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. భూసేకరణకు ప్రభుత్వానికి సహకరిస్తూ మన ప్రాంతాల అభివృద్ధికి ముందుకొస్తున్న రైతులకు కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుతో ప్రత్యక్షంగా వేలాది ఉపాధి, ఉద్యోగాలు స్థానిక యువతకు లభించనున్నాయి. పరోక్షంగా అనేక ఉపాధి అవకాశాలు వ్యాపారాలు, రవాణా, సేవా రంగాల్లో ఏర్పడతాయి. ఇది కేవలం కరేడుకు మాత్రమే కాకుండా, మొత్తం జిల్లాకు ఒక పెద్ద ఆర్థిక బలం కలిగించనుంది. భూములు కోల్పోయిన వారికి భరోసా పరిశ్రమల కోసం తమ భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందిస్తోంది. సంతృప్తికరమైన నష్టపరిహారం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలతో భూములు ఇచ్చిన కుటుంబాలకు తగిన భద్రతతో పాటు భరోసా కల్పిస్తోంది. గతంలో 397 ఎకరాలకు అవార్డు పాస్ చేయగా, తాజాగా మరో 118 ఎకరాల భూములకు సంబంధించి రైతులకు అవార్డు పాస్ చేసినట్లు చెప్పారు. మొత్తం 515 ఎకరాలకు అవార్డు ప్రక్రియ పూర్తయినట్లు చెప్పారు. మన గ్రామాల సమగ్ర అభివృద్ధి ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త నాంది పలుకనుంది. రోడ్లు, విద్యుత్, నీరు వంటి మౌళిక వసతులు మరింత మెరుగుపడతాయి. దీనితోపాటు చిన్న చిన్న వ్యాపారాలు, స్టార్టప్ కంపెనీలు కూడా వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు లభించడం ద్వారా వారు పరిశ్రమల్లో ఎక్కువగా ఉద్యోగాలు పొందుటకు అవకాశాలు కలవు. కరేడు గ్రామంలో



ప్రారంభమైన ఈ భూసేకరణ భవిష్యత్తు తరాల కోసం ఒక అభివృద్ధి పథం. పరిశ్రమల రాకతో వేలాది కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు జీవనోపాదికి స్థిరపడతాయి. రైతులకు నష్టపరిహారం అందించడంతో పాటు, ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా ప్రభుత్వం సమగ్రాభివృద్ధికి కృషిచేస్తోందని కలెక్టర్ అన్నారు.

# మాజీ మంత్రి కాకాణితో రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి భేటీ

కావలి: గాయత్రి వార్తలు
కిషోర్ రిపోర్టర్
దాసరి





మాజీ మంత్రి వర్యులు, వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు శ్రీ కాకాణి గోవర్ధన రెడ్డి ని నెల్లూరులోని వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి . కూటమి ప్రభుత్వం.. "ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ (పీపీపీ)" చేయాలని తీసుకొన్న నిర్ణయం పై అక్టోబర్ మరియు నవంబర్ నెలలో వైస్సార్సీపీ చేయతలపెట్టిన ఉద్యమ కార్యాచరణ కార్యక్రమం పై చర్చించిన కావలి మాజీ శాసన సభ్యులు, వైసీపీ కావలి నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి .అనంతరం కావలి నియోజకవర్గంలో జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల మీద ఇరువురు చర్చించడం జరిగింది.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తో పాటు పాల్గొన్న కావలి పట్టణ వైస్సార్సీపీ నాయకులు.



**టౌన్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అధ్యక్షతన జరిగిన ఈ మీడియా సమావేశం లో రాచ మళ్ళా శ్రీనివాసులు రెడ్డి, షేక్ జంషీర్ అహ్మద్, చిరంజీవి, రోషన్ సంధాని, తమ్మినేని వెంకట్ రెడ్డి, బుల్లా బాల బాబు, షరీఫ్, అచ్చాల రవి, తెలుగు మహిళలు కరణం అరుణ, దొరసాని, వాజిద, 20 వార్డు ల అధ్యక్షులు, బూత్ ఇంచార్జిలు, *KSS* సభ్యులు తదితరులు పాల్గొన్నారు**

# జిప్ ఓపెన్ చేసిన హెబ్బా



కుమారి 21ఎఫ్ సినిమాతో 2015లో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ హెబ్బా పటేల్. మొదటి సినిమాతోనే తెలుగు ప్రేక్షకులను అలరించిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమా ఆఫర్లను సొంతం చేసుకుంది. కానీ ఆ సినిమాలు పెద్దగా ఆడక పోవడంతో మెల్ల మెల్లగా ఆఫర్లు తగ్గుతూ వచ్చాయి. సోషల్ మీడియాలో మాత్రం రెగ్యులర్‌గా హెబ్బా పటేల్ అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా ఆకట్టుకుంటూ ఉంటుంది. మోడల్‌గా కెరీర్ ఆరంభించడం ద్వారా హెబ్బా పటేల్ స్వతహాగానే ఇన్‌స్టాగ్రామ్‌లో అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. అందుకే హెబ్బా పటేల్ ఎలాంటి ఫోటోలు షేర్ చేసినా కూడా మంచి స్పందన దక్కించుకుంటూ ఉంటుంది. సినిమాలు పెద్దగా చేయకున్నా కూడా హెబ్బా పటేల్ కి హీరోయిన్స్ స్థాయి క్రేజ్, స్టార్‌డం దక్కింది అనడంలో సందేహం లేదు. 2016 లో ఏకంగా మూడు సినిమాలు చేసిన ఈ అమ్మడు ఆ తర్వాత కూడా మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమాల సంఖ్య పెంచుకున్న ఈ అమ్మడు క్వాలిటీ విషయంలో తప్పటడుగులు వేసింది. దాంతో కెరీర్ పరంగా మెల్ల మెల్లగా డౌన్ ఫాల్ మొదలైంది. తెలుగులో కుమారి 21ఎఫ్ సినిమా తర్వాత సాలిడ్ హిట్ పడలేదు. అయినా కూడా ఇప్పటికీ ఈమె గురించి మాట్లాడుకుంటూ ఉన్నాం, సోషల్ మీడియాలో ఈమె అందమైన ఫోటోలు షేర్ చేస్తే తెగ వైరల్ కావడానికి కారణం ఈమె అందం అనడంలో సందేహం లేదు. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ ఉంటారు. ఆ మధ్య కాస్త బరువు పెరిగినట్లు అనిపించినా కూడా ఇప్పుడు ఈమె సన్నగా నాజూకుగా ఉంది అంటూ నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తూ సోషల్ మీడియా ద్వారా ప్రశంసలు కురిపిస్తూ ఉంటారు. హెబ్బా పటేల్ తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన అందమైన ఫోటోలకు అంతా ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా నడుము అందం చూపిస్తూ జిప్ ఓపెన్ చేసి మరీ నాభి అందం చూపించడంతో చూపు తిప్పనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందంకు టాలీవుడ్‌లో దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు, రావాల్సిన ఆఫర్లు రాలేదు అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు. నెట్టింట ఈ అమ్మడు షేర్ చేసే ప్రతి ఫోటోకి మంచి స్పందన వస్తూ ఉంటుంది. ఎప్పటిలాగే ఈ నడుము, నాభి అందం చూపించే ఫోటోలు కూడా వైరల్ అవుతున్నాయి. ఇండస్ట్రీలో అడుగు పెట్టి పదేళ్లు దాటినా కూడా ఫ్రెష్ ఫేస్ అన్నట్లుగానే హెబ్బా పటేల్ లుక్ ఉందని చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు. ఇలాగే అందం మెయింటెన్ చేస్తే ఖచ్చితంగా ముందు ముందు అయినా హెబ్బా పటేల్ కి సినిమా ఆఫర్లు రావాలని, సెకండ్ ఇన్నింగ్స్ లో మరిన్ని సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. 1988లో మహారాష్ట్రలోని ముంబైలో జన్మించారు. ముస్లీం కుటుంబంలో జన్మించిన ఈమె ముంబైలోని సోఫియా కాలేజ్ ఫర్ ఉమెన్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. తెలుగులో సినిమాలు చేయడానికి ముందు కన్నడంలో అధ్యక్ష అనే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా యావరేజ్‌గా నిలిచింది. అయినా కూడా అక్కడ మంచి గుర్తింపు దక్కించుకుంది. తమిళ్‌లోనూ ఈమె మంచి సినిమాలు చేసే అవకాశం దక్కించుకుంది.

# షెకావత్ జీ ఎందుకిలా? ఏం జరుగుతోంది?




షెకావత్ జీ.. అదేనండీ.. పుష్ప, పుష్ప-2 సినిమాల్లో భన్వర్ లాల్ షెకావత్ గా కనిపించిన మాలీవుడ్ నటుడు ఫహాద్ ఫాజిల్. షెకావత్ జీ.. అదేనండీ.. పుష్ప, పుష్ప-2 సినిమాల్లో భన్వర్ లాల్ షెకావత్ గా కనిపించిన మాలీవుడ్ నటుడు ఫహాద్ ఫాజిల్. సోలో హీరోగా కాకుండా.. విలన్ తో పాటు కీలక పాత్రల్లో వివిధ సినిమాల్లో నటిస్తున్నారు. పాన్ ఇండియా లెవెల్ లో ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నారు. స్పెషల్ ఫ్యాన్ క్రియేట్ చేసుకున్నారు. కానీ కొంతకాలంగా బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ ను సొంతం చేసుకోలేకపోతున్నారు. ప్రతి మూవీలోని తన యాక్టింగ్ తో సినీ ప్రియులను, అభిమానులను మెప్పిస్తున్నారు. అయినా కథల ఎంపికలో తడబడడం వల్ల సినిమాలతో విజయం సాధించలేకపోతున్నారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. ఆవేశం మూవీ తప్ప గత ఐదు సంవత్సరాలలో ఫహాద్ ప్రధాన పాత్ర పోషించిన ఏ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించలేకపోయింది. ఇరుల్, జోజి, మాలిక్, మలయకుంజు, ధూమన్, మారిసన్ వంటి అనేక చిత్రాల్లో లీడ్ రోల్ పోషించారు. కానీ అనుకున్నంత స్థాయిలో మాత్రం రెస్పాన్స్ అందుకోలేకపోయారు. రీసెంట్ గా ఫహాద్ నటించిన ఓడుం కుతిర చాదుం కుతిర థియేటర్స్ లో విడుదలైంది. కానీ ఆ సినిమా కూడా ఎక్స్పెక్ట్ చేసే రేంజ్ లో స్పందన అందుకోలేకపోయింది. దీంతో మళ్లీ ఫహాద్ ను నిరాశపరిచింది. కావాల్సినంత టాలెంట్ ఉన్నా.. కూడా మాలీవుడ్ స్టార్ యాక్టర్ ను కొంతకాలంగా విజయం అందని ద్రాక్షలా మారింది. ఈ ఏడాదిలో రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు ఫహాద్. మారిసన్ థియేటర్స్ లో నిరాశపరచగా.. కొన్ని రోజుల క్రితం ఓటీటీలోకి వచ్చి ఆకట్టుకుంది. ఫహాద్ ఫాజిల్ , వడివేలు ప్రధాన పాత్రల్లో నటించిన ఆ మూవీ.. ఇప్పుడు ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ లో అందుబాటులో ఉంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ ఆడియోతో అలరిస్తోంది. అయితే మరో విషయమేమిటంటే ఫహాద్ ఫాజిల్.. విక్రమ్, మామన్నన్, పుష్ప, పుష్ప 2 వంటి చిత్రాలతో సహాయ నటుడిగా మంచి విజయాలు సాధిస్తున్నారు. సహాయక పాత్రలకు సరైన స్క్రిప్ట్ లను ఎంచుకున్నట్లు కనిపిస్తున్నారు. కానీ ప్రధాన పాత్రలకు పేలవమైన స్క్రిప్ట్ లను ఎందుకు ఎంచుకుంటున్నారని క్వశ్చన్ చేస్తున్నారు. ఇప్పటికైనా సరైన స్క్రిప్ట్ లను ఎంచుకోవాలని సూచిస్తున్నారు.

# అనవసరంగా లీకులిచ్చిన సూపర్‌స్టార్



తాను నటించే సినిమా ఫలానా విధంగా ఉంటుంది! అని ముందే హింట్ ఇవ్వడం తెలివైన పనే. కొన్నిసార్లు ముందే సబ్జెక్ట్ ఏంటి? అనేదానిపై అవగాహన వచ్చేస్తే, అభిమానులకు థియేటర్లకు వెళ్లాక అనవసర కన్ఫ్యూజన్ ఉండదు. ప్రతిదానికి ప్రిపేర్డ్ గా ఉంటారు. ఇప్పుడు సూపర్ స్టార్ షారూఖ్ ఖాన్ తన తదుపరి సినిమా గురించి అలాంటి హింట్స్ ఇస్తున్నారు.తన కుమార్తె సుహానా ఖాన్ తో కలిసి మొదటిసారి నటిస్తున్న షారూఖ్ కింగ్ మూవీ కోసం చాలా హార్డ్ గా శ్రమిస్తున్నారు. అయితే ఈ మూవీ గురించి చిన్నపాటి లీకులు బయటకు వస్తూనే ఉన్నాయి. ఇప్పుడు దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ ఒక ఎర్ర కిరీటం చిహ్నంతో కూడిన టీ షర్టుతో అందమైన పోస్టను షేర్ చేయడం ద్వారా అభిమానులను టీజ్ చేసాడు. ఆన్‌లైన్‌లో ఇది వేగంగా వైరల్ అయింది. దీనికి కారణం ఈ పోస్ట్ కు జాన్ విక్ నేపథ్య సంగీతాన్ని జోడించడమే. ఈ సంగీతం వినగానే.... కీనూ రీవ్స్ బ్లాక్‌బస్టర్ యాక్షన్ సిరీస్ స్ఫూర్తితో కింగ్ మూవీ రూపొందుతోందా? అనే సందేహాలను రాజేసారు. ఒకవేళ ఇదే నిజమైతే ఖాన్ ను కీనూ రీవ్స్ రేంజులో చూడగలమన్నమాట.కింగ్ కథ తన కుమార్తెకు రక్షకుడిగా మారే ఒక ప్రమాదకర గ్యాంగ్ స్టర్ కథ. తన గారాల పట్టీని కిడ్నాప్ చేయాలని టార్గెట్ చేసే గ్యాంగ్ ఎంత పెద్దది అయినా ఢీకొడతాడు. ఇందులో షారూఖ్ పాత్రతో పాటు సుహానా పాత్రకు నటనకు ఆస్కారం ఉంటుందని తెలిసింది. పఠాన్ తర్వాత సిద్ధార్థ్ ఆనంద్ షారూఖ్ కి మరో గ్రాండ్ సక్సెస్ ఇవ్వాలని తపిస్తున్నాడు. అందుకే కింగ్ మూవీ ఖాన్ కెరీర్ బెస్ట్ అవుతుందని అంచనా వేస్తున్నారు.

# హారర్ వరల్డ్ లోకి నేషనల్ క్రష్!



నేషనల్ క్రష్ కెరీర్ దేదీప్యమానంగా సాగిపోతుంది. తెలుగు, హిందీ సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడుపుతోంది. స్టార్ హీరోలే టార్గెట్ గా సినిమాలు చేస్తోంది. మరోవైపు లేడీ ఓరియేంటెడ్ నాయికగానూ సత్తా చాటే ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇప్పటికే బాలీవుడ్ లో %-%ఛావా%-% సినిమాతో యేసుభాయ్ భోంస్లే పాత్రతో నటిగా తన స్థాయిని పెంచుకుంది. హీరోల సరసన రొమాంటిక్ రోల్సే కాదు అవసరమైతే స్ఫూర్తి నింపే పాత్రల్లోనూ సత్తా చాటుతుందని యేసుబాయి పాత్రతో రుజువు చేసింది. ఈ పాత్ర రష్మికకు బాలీవుడ్ లో ప్రత్యేకమైన గుర్తింపును తీసుకొచ్చింది. అరుదుగా కీలక పాత్రల్లో సైతం మెప్పింస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా హారర్ హిట్ ఫ్రాంచైజీలోనూ భాగమవుతోంది. కాంచన సిరీస్ లో భాగంగా లారెన్స్ కాంచన 4ని రెడీ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఆయన స్వీయా దర్శకత్వంలో తెరకెక్కి స్తోన్న చిత్రమిది. సినిమాలో ఇప్పటికే పూజాహెగ్డే, నోరా పటేహీలు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఇదే సినిమాలో రష్మికను ఓ ప్రత్యేక పాత్ర కోసం సంప్రదించారుట. లారెన్స్ ఇటీవలే ఆమెను కలిసి పాత్ర గురించి వివరించారు. రష్మిక కూడా పాజిటివ్ గా స్పందించిదని సమాచారం. ఇదే నిజమైతే కాంచన 4 రేంజ్ మారిపోతుంది. రష్మిక భాగ మైందంటే? ఆ సినిమాకు పాన్ ఇండియాలో క్రేజ్ మామూలుగా ఉండదు. తెలుగు అభిమా నులను మంచి బాలీవుడ్ లో క్రేజ్ సంపాదించిన బ్యూటీ రష్మిక. ఈ నేపథ్యంలో కాంచన 4ని అక్కడా కూడా భారీ ఎత్తున రిలీజ్ చేసే అవకాశం ఉంటుంది. రష్మిక సక్సెస్ సెంటిమెంట్ కూడా వర్కౌట్ అవు తుంది. గతంలో సీతారామం చిత్రంలోనూ నేషనల్ క్రష్ ఓ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే.ఆ సినిమా కూడా పాన్ ఇండియాలో పెద్ద విజయం సాధించింది. ఎలాంటి అంచనాలు లేకుండానే సంచ లనాలు నమోదు చేసిందా చిత్రం. ఆరకంగా కాంచన 4కి ఇదొక పాజిటివ్ సైన్ గా చెప్పొచ్చు. ప్రస్తుతం రష్మిక బాలీవుడ్ లో థామాలో నటిస్తోంది. అలాగే తెలుగులో -ది గర్ల్ ఫ్రెండ్ లో నటిస్తోంది. ఈ రెండు చిత్రాలపై మంచి అంచనాలున్నాయి. సెప్టెంబర్...అక్టోబర్ లో రిలీజ్ కు రెడీ అవుతున్నాయి.

# ప్రభాస్ సినిమా కోసం ఆలిమ్ హకీమ్..!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ త్వరలో ది రాజాసాబ్, ఫౌజీ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. ఆ సినిమాలు విడుదల కాక ముందే 'స్పిరిట్' సినిమాను పట్టాలెక్కించే అవకాశాలు ఉన్నాయి. అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమాలతో పాన్ ఇండియా దర్శకుడిగా నిలిచిన సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో స్పిరిట్ సినిమా రూపొందబోతుంది. ఈ సినిమా ప్రకటించి దాదాపు రెండు ఏళ్లు కాబోతున్నా ఇప్పటి వరకు కనీసం షూటింగ్ ప్రారంభం కాలేదు. ప్రభాస్ ఇతర కమిట్‌మెంట్స్‌తో బిజీగా ఉండటంతో పాటు, ఇతర కారణాల వల్ల ఈ సినిమా ఆలస్యం అవుతుందని తెలుస్తోంది. ఆలస్యం అవుతున్నా కొద్దీ ఈ సినిమా వెయిట్ పెరుగుతుంది అనడంలో సందేహం లేదు. సినిమా షూటింగ్ ప్రారంభం కోసం ప్రభాస్ అభిమానులు మాత్రమే కాకుండా అన్ని వర్గాల వారు వెయిట్ చేస్తున్నారు. సందీప్ వంగ దర్శకత్వంలో స్పిరిట్ స్పిరిట్ సినిమా షూటింగ్ ప్రారంభం ఎప్పుడు అనే విషయం ఇప్పటివరకు క్లారిటీ లేదు, కానీ రకరకాలుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ముఖ్యంగా ఈ సినిమాలో నటీనటుల గురించి, సాంకేతిక నిపుణుల గురించి, ఇంకా కథ, స్క్రీన్‌ప్లే గురించి కూడా ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాడుతున్నారు, తమ విశ్లేషణలు వినిపిస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు సందీప్ రెడ్డి వంగ నుంచి ఇప్పటి వరకు క్లారిటీ రాలేదు. ఈ సినిమాలో మొదట దీపికా పదుకునేను హీరోయిన్‌గా తీసుకున్న విషయం తెల్సిందే. కానీ కొన్ని కారణాల వల్ల ఆమెను తొలగించి ఆ స్థానంలో యానిమల్ హీరోయిన్ త్రిప్తి డిమ్రిని ఎంపిక చేయడం జరిగింది. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేస్తున్నారని, వర్క్ షాప్ సైతం నిర్వహిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. దర్శకుడు త్వరలోనే పూర్తి వివరాలను వెల్లడించే అవకాశాలు ఉన్నాయి. ప్రభాస్ కి జోడీగా త్రిప్తి డిమ్రి ఇక ఈ సినిమాలోని ప్రభాస్ లుక్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారట. ముఖ్యంగా ప్రభాస్ హెయిర్ స్టైల్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు అనే వార్తలు వస్తున్నాయి. ఈమధ్య కాలంలో ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ ఆలిమ్ హకీమ్ పేరు బాగా వినిపిస్తుంది. ఆయన ఎంతో మంది హీరోలకు హెయిర్ స్టైల్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తున్నాడు. ఈ సినిమా కోసం కూడా ఆయన్ను రంగంలోకి ఆలిమ్ హకీమ్ చూపించేందుకు గాను ఇప్పటికే వర్క్ మొదలు పెట్టాడు అంటూ ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది. సందీప్ వంగ దర్శకత్వంలో గతంలో వచ్చిన సినిమాలకు ఆయన హెయిర్ స్టైలిస్ట్‌గా వర్క్ చేశాడు.

# పదేళ్ల తర్వాత కూడా ఏ విషయంలోనూ రిగ్రెట్ ఉండకూడదు

నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం ది ప్యారడైజ్ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఇండస్ట్రీలో ఏం జరిగినా తనదైన గొంతు వినిపిస్తూ, ఆ అంశం గురించి మాట్లాడే హీరోల్లో నాని ఒకరు. గతంలో అలానే పలు విషయాలపై మాట్లాడి వార్తల్లో నిలిచారు నాని. రీసెంట్ గా జగపతి బాబు హోస్ట్ చేస్తున్న జయమ్ము నిశ్చయమ్మురా అనే టాక్ షో లో పాల్గొన్న నానికి ఈ విషయంపై జగపతి బాబు నుంచి ఓ ప్రశ్న ఎదురైంది. జై భీమ్ సినిమాకు నేషనల్ అవార్డు ఇవ్వనప్పుడు ఆ అంశంపై నాని మాట్లాడిన విషయం తెలిసిందే. జై భీమ్ మూవీకి అవార్డులను పరిగణించకపోవడం తనని నిరాశ పరిచిందని నాని గతంలో అన్నారు. ఈ వ్యాఖ్యల వల్ల నాని చాలానే వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. ఇదే విషయాన్ని జగపతి బాబు నానితో డిస్కస్ చేస్తూ సోషల్ మీడియాలో రెగ్యులర్ గా చాలా సమస్యలపై నాని మాట్లాడటానికి ట్రై చేస్తారన్నారు. దానికి నాని రెస్పాండ్ అయి మాట్లాడారు. ఒక విషయం గురించి ఏదొకటి మాట్లాడకుండా ఉన్నందుకు పదేళ్ల తర్వాత కూడా మనం రిగ్రెట్ ఫీల్ అవకూడదని, తన పోస్టులు, అభిప్రాయాల గురించి రెగ్యులర్ గా తాను అందరినీ అప్డేట్ చేస్తూ ఉండలేనని నాని వెల్లడించారు. మనం చిన్నప్పుడు తప్పు చేస్తే విమర్శలు ఎదుర్కొంటామని, మంచి చేస్తే ప్రశంసలు అందుకుంటామని అంటుంటారు. కానీ ఇప్పుడది మారిపోయిందని నాని అన్నారు. మనమెంత మంచి వాళ్లమైనా, ఎంత మంచి చేసినా సోషల్ మీడియాలో మనపై ఎటాక్, క్రిటిసిజం జరుగుతూనే ఉంటాయని, మనం సోషల్ మీడియాలో ఓ ఫోటో లేదా స్టేట్‌మెంట్ పోస్ట్ చేస్తే, అందులోని అసలు విషయాన్ని అర్థం చేసుకోకుండా మనల్ని తప్పుగా అర్థం చేసుకునే వాళ్లే ఎక్కువ మంది ఉన్నారని, వాళ్లు తప్పుగా అర్థం చేసుకున్నదే కాకుండా దాన్ని ఎక్కువ మందికి షేర్ చేయడం వల్ల దాన్ని వేలాది మంది వింటారని, ఇలాంటి పరిస్థితులున్నప్పుడు ప్రతీసారీ మనం ఏం చెప్తున్నామనేది వివరించలేమని నాని అన్నారు. నాని సమాధానం విన్న తర్వాత జగపతి బాబు ఆశ్చర్యపోయి, అందుకే నానిని హీరో అంటారని అభినందించగా, ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుంది

